# ఆదికాండము 40 వ అధ్యాయము

## రాజుయొక్క పానదాయకుడు భక్ష్యకారుడు బంధింపబడుట

అటుపిమ్మట ఐగుప్తురాజుయొక్క పానదాయకుడును భక్ష్యకారుడును తమ ప్రభువైన ఐగుప్తురాజు ఎడల తప్పుచేసిరి 2 గనుక
ఫరో పానదాయకుల అధిపతియు భక్ష్యకారుల అధిపతియునైన తన యిద్దరు ఉద్యోగస్థుల మీద కోపపడి 3 వారిని చెరసాలలో
నుంచుటకై రాజసంరక్షక సేనాధిపతికి అప్పగించెను. అది యోసేపు బంధింపబడిన స్థలము. 4 ఆ సేనాధిపతి వారిని యోసేపు వశము
చేయగా అతడు వారికి ఉపచారము చేసెను. వారు కొన్ని దినములు కావలిలో నుండినతరువాత

## వారు కనిన కలలకు భావము తెలుపిన యోసేపు

5 వారిద్దరు, అనగా చెరసాలలో బంధింపబడిన ఐగుప్తురాజు యొక్క పానదాయకుడును భక్ష్యకారుడునుఒక్కటే రాత్రియందు కలలు
కనిరి; ఒక్కొక్కడు వేరు వేరు భావముల కల కనెను. 6 తెల్లవారినప్పుడు యోసేపు వారి యొద్దకు వచ్చి వారిని చూడగా వారు చింతా
క్రాంతులైయుండిరి. 7 అతడు-ఎందుచేత నేడు మీ ముఖములు చిన్నబోయి యున్నవని తన యజమానుని యింట తనతో కావలి
యందున్న ఫరో ఉద్యోగస్థుల నడిగెను. 8 అందుకు వారు-మేము కలలు కంటిమి; వాటి భావము చెప్పగలవారెవరును లేరని అతనితో
ననగా యోసేపు వారిని చూచి- భావములు చెప్పుట దేవుని అధీనమే గదా; మీరు దయచేసి ఆ కలలు నాకు వివరించి చెప్పుడనెను.
9 అప్పుడు పానదాయకుల అధిపతి యోసేపును చూచి- నా కలలో ఒక ద్రాక్షావల్లి నా యెదుట ఉండెను; 10 ఆ ద్రాక్షావల్లికి మూడు
తీగలుండెను; అది చిగిరించినట్టు ఉండెను; దాని పువ్వులు వికసించెను; దాని గెలలు పండిద్రాక్ష ఫలములాయెను. 11 మరియు ఫరో
గిన్నె నా చేతిలో ఉండెను; ఆ ద్రాక్షఫలములు నేను పట్టుకొని ఫఱో గిన్నెలో వాటిని పిండి ఆ గిన్నె ఫరో చేతికిచ్చితినని తన కలను
అతనితో వివరించి చెప్పెను. 12 అప్పుడు యోసేపు-దాని భావమిదే; ఆ మూడు తీగెలు మూడు దినములు; 13 ఇంక మూడు
దినములలోగా ఫరో నీ తలనుపైకెత్తి నీ ఉద్యోగము నీకు మరల ఇప్పించును. నీవు అతనికి పానదాయకుడవై యున్ననాటి మర్యాద
చొప్పున ఫరో గిన్నెను అతని చేతికప్పగించెదవు. 14 కాబట్టి నీకు క్షేమము కలిగినప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొని నాయందు కరుణించి
ఫరోతో నన్నుగూర్చి మాటలాడి యీ యింటిలో నుండి నన్ను బయటికి రప్పించుము. 15 ఏలయనగా నేను హెబ్రీయుల దేశములో
నుండి దొంగిలబడితిని, అది నిశ్చయము. మరియు ఈ చెరసాలలో నన్ను వేయుటకు ఇక్కడ సహా నేనేమియు చేయలేదని అతనితో
చెప్పెను. 16 అతడు తెలిపిన భావము మంచిదని భక్ష్యకారుల అధిపతి చూచి అతనితో నిట్లనెను- నేనును కల కంటిని; ఇదిగో తెల్లని
పిండివంటలు గల మూడు గంపలు నా తలమీద ఉండెను. 17 మీదిగంపలో ఫరో నిమిత్తము సమస్తవిధములైన పిండివంటలుఉండెను.
పక్షులు నా తలమిదనున్న ఆ గంపలోనుండి వాటిని తీసికొని తినుచుండెను. 18 అందుకు యోసేపు-దాని భావమిదే; ఆ మూడు గంపలు
మూడు దినములు 19 ఇంక మూడు దినములలోగా ఫరో నీ మీదనుండి నీ తలను పైకెత్తి ప్రానుమీద నిన్ను వ్రేలాడదీయించును.
అప్పుడు పక్షులు నీ మీదనుండి నీ మాంసమును తినివేయునని ఉత్తరమిచ్చెను.

**Chapter 40 :*The chief butler and baker of Pharaoh in prison, Their dreams interpreted by Joseph*.** 40:1 And it came to pass after these things, *that* the butler of the king of Egypt and *his* baker had offended their lord
the king of Egypt. 40:2 And Pharaoh was wroth against two *of* his officers, against the chief of the butlers, and against the chief
of the bakers. 40:3 And he put them in ward in the house of the captain of the guard, into the prison, the place where Joseph *was*
bound. 40:4 And the captain of the guard charged Joseph with them, and he served them: and they continued a season in ward.
40:5 And they dreamed a dream both of them, each man his dream in one night, each man according to the interpretation of his
dream, the butler and the baker of the king of Egypt, which *were* bound in the prison. 40:6 And Joseph came in unto them in the
morning, and looked upon them, and, behold, they *were* sad. 40:7 And he asked Pharaoh's officers that *were* with him in the
ward of his lord's house, saying, Wherefore look ye *so* sadly to day? 40:8 And they said unto him, We have dreamed a dream,
and *there is* no interpreter of it. And Joseph said unto them, *Do* not interpretations *belong* to God? tell me *them,* I pray you. 40:9
And the chief butler told his dream to Joseph, and said to him, In my dream, behold, a vine *was* before me; 40:10 And in the vine
*were* three branches: and it *was* as though it budded, *and* her blossoms shot forth; and the clusters thereof brought forth ripe
grapes: 40:11 And Pharaoh's cup *was* in my hand: and I took the grapes, and pressed them into Pharaoh's cup, and I gave the cup
into Pharaoh's hand. 40:12 And Joseph said unto him, This *is* the interpretation of it: The three branches *are* three days: 40:13
Yet within three days shall Pharaoh lift up thine head, and restore thee unto thy place: and thou shalt deliver Pharaoh's cup into
his hand, after the former manner when thou wast his butler. 40:14 But think on me when it shall be well with thee, and shew
kindness, I pray thee, unto me, and make mention of me unto Pharaoh, and bring me out of this house: 40:15 For indeed I was
stolen away out of the land of the Hebrews: and here also have I done nothing that they should put me into the dungeon. 40:16
When the chief baker saw that the interpretation was good, he said unto Joseph, I also *was* in my dream, and, behold, *I had* three
white baskets on my head: 40:17 And in the uppermost basket *there was* of all manner of bakemeats for Pharaoh; and the birds

did eat them out of the basket upon my head. 40:18 And Joseph answered and said, This *is* the interpretation thereof: The three baskets *are* three days: 40:19 Yet within three days shall Pharaoh lift up thy head from off thee, and shall hang thee on a tree; and the birds shall eat thy flesh from off thee.

## యోసేపు తెలిపిన భావము చొప్పున కార్యాచరణ

20 మూడవ దినమందు జరిగినదేమనగా, ఆ దినము ఫరో జన్మదినము గనుక అతడు తన సేవకులకందరికి విందుచేయించి
వారి నడుమ పానదాయకుల అధిపతి తలను భక్ష్యకారుల అధిపతి తలను పైకెత్తి 21 పానదాయకుల అధిపతి ఉద్యోగము మరల
అతనికిచ్చెను గనుక అతడు ఫరోచేతికి గిన్నెనిచ్చెను. 22 మరియు యోసేపు వారికి తెలిపిన భావము చొప్పున భక్ష్యకారుల అధిపతిని
వ్రేలాడ దీయించెను. 23 అయితే పానదాయకుల అధిపతి యోసేపు జ్ఞాపకము చేసికొనక అతని మరచిపోయెను.

***The ingratitude of the chief butler.*** 40:20 And it came to pass the third day, *which was* Pharaoh's birthday, that he made a feast unto all his servants: and he lifted up the head of the chief butler and of the chief baker among his servants. 40:21 And he restored the chief butler unto his butlership again; and he gave the cup into Pharaoh's hand: 40:22 But he hanged the chief baker: as Joseph had interpreted to them. 40:23 Yet did not the chief butler remember Joseph, but forgat him.